# AIIMS Bibinagar Marks 3rd Institute Foundation Day

## ఎయిమ్స్‌లో పరిశోధనా రంగాల్లో పురోగతి

### డైరెక్టర్ అమిత్ అగర్వాల్



వార్షికోత్సవాన్ని ప్రారంభిస్తున్న ఎయిమ్స్ డైరెక్టర్ అమిత్ అగర్వాల్, కె.నందూరి

బీబీనగర్, ఏప్రిల్ 9 (ఆంధ్రజ్యోతి): ఎయిమ్స్ వైద్య విద్య, పరిశోధనా రంగాల్లో గడిచిన మూడేళ్లలో మెరుగైన పురోగతి సాధించిందని డైరెక్టర్ అమిత్ అగర్వాల్ అన్నారు. ఎయిమ్స్‌ను ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభించి మూడేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా గురువారం వార్షికోత్సవాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. పలు సంస్థల సహకారంతో ఎయిమ్స్ విభాగాలు శాస్త్రీయ పురోగతిని సాధిస్తున్నాయన్నారు. వైద్య సేవలు, విద్యా ప్రమాణాలు, ప్రజారోగ్యానికి దోహదపడే పరిశోధనలకు ఎయిమ్స్ కట్టుబడి ఉంటుందన్నారు. అనంతరం మూడేళ్ల వార్షిక పరిశోధన నివేదికను విడుదలచేశారు. కార్యక్రమంలో సీసీఎంబీ డైరెక్టర్ వినయ్.కె.నందూరి, రీసెర్చ్ డీన్ రాహుల్ నారంగ్, మెడికల్ సూపరింటెండెంట్ లక్కిరెడ్డి మహేశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# AIIMS BIBINAGAR MARKS THIRD FOUNDATION DAY

**DC CORRESPONDENT**
**HYDERABAD, APRIL 9**

AIIMS Bibinagar celebrated its third Foundation Day on Thursday with a series of academic and research-focused events on healthcare, education, and scientific research.

Director Dr Vinay K. Nandicoori spoke on challenges in tuberculosis research, and Prof. Ullas Kolthur-Seetharam highlighted the dual burden of malnutrition and non-communicable diseases. Executive director Dr Amita Aggarwal emphasised the need for collaborative research to strengthen healthcare outcomes.

The institute also presented its annual research report, outlining growing contributions to public health and scientific advancement, while releasing its annual research magazine 'Anusandhan'. An e-poster competition saw participation from over 60 faculty members, residents, and students, recognising innovative research work.


ఈనాడు
epaper.eenadu.net


# వైద్య, విద్య, పరిశోధన రంగాల్లో ఎంతోవృద్ధి

బీబీనగర్, న్యూస్‌టుడే: పేదలకు అత్యాధునిక వైద్య సేవలు అందించడంలో బీబీనగర్ ఎయిమ్స్ ఎప్పుడూ ముందుంటుందని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ అమితా అగర్వాల్ అన్నారు. బీబీనగర్ ఎయిమ్స్ మూడో వార్షికోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మూడేళ్లలో మెరుగైన వైద్య సేవలతో పాటు విద్య, పరిశోధన రంగాల్లో ఎంతో వృద్ధి సాధించినట్లు తెలిపారు. అనంతరం సీఎస్ఐఆర్-సీసీఎంబీ డైరెక్టర్ డాక్టర్ వినయ్ కె.నందికుమారి ప్రసంగించారు. సంక్రమణ వ్యాధుల పరిశోధనలో నెలకొన్న సవాళ్లను వివరించారు. అసంక్రమణ వ్యాధులు, పోషకాహార లోపం ద్వంద్వ భారం అంశంపై బీఆర్ఐసీ, సీడీఎఫ్‌డీ డైరెక్టర్ కొల్తూరు సీతారాం ప్రసంగించారు. డీన్ డాక్టర్ రాహుల్ నారంగ్ వార్షిక పరిశోధన నివేదికను వివరించారు. అనుసంధాన్ వార్షిక పరిశోధన పత్రికను విడుదల చేశారు. ఆవిష్కరణల్లో విశేష కృషి చేసిన వారికి బహుమతులు అందజేశారు.



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సీఎస్ఐఆర్-సీసీఎంబీ డైరెక్టర్ డాక్టర్ వినయ్ కె.నందికుమారి, డైరెక్టర్ అమితా అగర్వాల్


Date : 10/04/2026 EditionName : TELANGANA( YADADRI BHUVANAGIRI ) PageNo : 01

వార్త

10 Apr 2026 - Page 16

## ఎయిమ్స్ 3వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

**బీబీనగర్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:**

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల పరిధిలోని ఎయిమ్స్ 3వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను విద్య నైపుణ్యం, పరిశోధన ప్రదర్శనతో గురువారం ఘనంగా నిర్వహించారు. 2023లో ఏప్రిల్ 8న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా శంకుస్థాపన జరుపుకున్న ఎయిమ్స్ మూడవ సంవత్సరం ఆరోగ్య సంరక్షణ విద్య పరిశోధన రంగాల్లో ఉత్సాహభరితమైన నిరోవరంగా సుసంపన్నమైన కార్యక్రమంగా జరుపుకున్నారు. సి ఎస్ ఐ ఆర్ సి సి ఎం బి డైరెక్టర్ డాక్టర్ వినయ్ కె నందికూరి మాట్లాడుతూ అంటువ్యాధుల పరిశోధనలోని సవాళ్లను వివరిస్తూ మైకో బాక్టీరియం ట్యూబర్ క్యులోసిస్ వదిలించుకోలేని ఒక సూక్ష్మజీవి అనే అంశంపై ప్రసంగించారు. బ్రిక్ సి డి ఎఫ్ డి డైరెక్టర్ ప్రొఫెసర్ ఉల్లాస్ కొల్తుర్ సీతారాం పోషకాహార లోపం అంటువ్యాధులు కానీ వ్యాధుల ద్వంద భారం అనే అంశంపై ప్రసంగించారు. ఎయిమ్స్ బీబీనగర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ అమితా అగర్వాల్ కీలకమైన అంతరాలను పూడ్చుదానికి శాస్త్రీయ పురోగతిని వేగవంతం చేయడానికి వివిధ విభాగాల సంస్థల మధ్య సహకారాల ప్రాముఖ్యతను తెలిపారు. శాస్త్రీయ పురోగతికి, ప్రజారోగ్యానికి ఎయిమ్స్ ఇనిస్ట్యూట్ చేస్తున్న కృషిని ప్రదర్శిస్తూ డీన్ డాక్టర్ రాహుల్ నారంగ్ వార్షిక పరిశోధన నివేదికను సమర్పించారు. ఈ సందర్భంగా ఇన్స్టిట్యూట్ వార్షిక పరిశోధన పత్రిక అనుసంధాన్ విడుదల చేశారు. ఈ సందర్భంగా పరిశోధన, ఆవిష్కరణలకు కృషి చేసిన అధ్యాపకులకు విద్యార్థులకు అవార్డులను అందజేశారు.

